వైఎస్ఆర్

డిప్యూటీ సిఎం కక్ష సాధింపు మానుకోవాలి



సిబ్బందితో మాట్లాడుతున్న అమీర్‌బాబు

కడప అర్బన్ : రోడ్డు పనుల విస్తరణలో డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా కక్ష సాధింపు మానుకోవాలని టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు అమీర్ బాబు కోరారు. బుధవారం నగరంలోని కృష్ణ థియేటర్ నుంచి దేవుని కడప రోడ్డు విస్తరణలో కార్పొరేషన్, రెవెన్యూ శాఖ ఉమ్మడి సర్వేలో అందరికీ 90 అడుగులు మా ర్కింగ్, నా స్థలం వద్దకు వచ్చేసరికి 100 అడుగులు వేయడం దుర్మార్గమన్నారు. అన్యాయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సిఎం, ఆయన తమ్ముడు అహ్మద్‌బాషా దోపిడీలకు, భూకబ్జాలు అలవాటు పడ్డారని విమర్శించారు. మావి పెద్దలు సంపాదించిన ఆస్తని తెలిపారు.

'ఉపాధి' చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- నిరసనలో వ్యసాయ కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శిలు సుబ్రమణ్యం, అన్వేష్, వీరశేఖర్, నరసయ్య తెలిపారు. ఉపాధి హామీ రక్షణ కొరకు వ్యవసాయ కార్మిక సంఘంలు ఇచ్చిన దేశవ్యాప్త పిలుపు మేరకు బుధవారం జ్యోతిరావు పూలే సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం అనేక పోరాటాలు, త్యాగాలు పలితంగా సాధించుకున్నట్లు తెలిపారు. స్వాతంత్ర ఉద్యమ కాలం నుంచే కష్టజీవులకు పనైనా చూపండి, తిండైన పెట్టాలని నిర్వహించి పోరాటాల పలితంగా భూ సంస్కరణల చట్టాలు వచ్చినట్లు పేర్కొన్నారు. 2004లో పార్లమెంట్‌లో 62 వామపక్ష పార్లమెంట్ సభ్యులు మద్దతు తీసుకున్న అప్పటి యుపిఎ ప్రభుత్వం మంత్రి పదవులు ఇస్తామని చేప్పిన తమకు పదవులు కాదని, ప్రజలకు హక్కులు, చట్టాలు కావాలని వామపక్షాలు కోరాయని తెలిపారు. వ్యవసాయ కార్మికులకు పని గ్యారంటీ చట్టం ఉండాలని ఒత్తిడి కారణంగా 2005-2006లో ఉపాధి హమి చట్టం వచ్చిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని అగ్రహం వ్యక్తం చేశారు, వంద రోజులుపని, రూ.100 కూలీతో ప్రారంభమైన ఈ చట్టం నేడు దేశ అర్దిక వ్యవస్థలో పెనుమార్పులు సాదించందని తెలిపారు. అటువంటి చట్టాన్ని మరింతగా విస్తరించి ప్రజలు కోనుగోలు శక్తి పెరగటానికి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పట్టణాలకు కూడా విస్తరించేందుకు ప్రయత్నం చేయవలసింది పోయి పట్టి పట్టినట్లు వ్యహరిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంలో ఉపాధి హామీ చట్టం మరింతగా విస్తరించాలన్నారు. ఏడాదికి 200 రోజుల పనిదినాలు రూ.600 కూలి ఇవ్వాలని, అనేక మంది అర్దిక వేత్తలు కోరుతున్నట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్లో రూ.2.60 లక్షల కోట్లు కేటాయిస్తే మంద గమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ మెరుగు పడుతుందని మేధావులు చెప్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి విషయాలు, పాలకవర్గాలకు చెవికెక్కడం లేదని చెప్పారు. మోడీ ప్రభుత్వం ఉపాధి హామీకి క్రమంగా నిధులు తగ్గిస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు పూనుకుంటున్నదని విమర్శంచారు. అందులో భాగంగా ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తున్నట్లు తెలిపారు. మోడీ తిరిగి అధికారంలోకి వస్తే ఇలాంటి చట్టాలు కనుమరు గయ్యే ప్రమాదం ఉందన్నారు. వ్యవసాయ రంగంలో పని దినాలు క్రమంగా కుదిరించ బడుతున్నాయని పేర్కొన్నారు. యాంత్రీకరణ పెరిగినట్లు తెలిపారు. ప్రకృతిలో వస్తున్న మార్పుల కారణంగా పనులు లేక గ్రామీణ పేదలు పట్టణాలకు పెద్ద సంఖ్యలో వలసలు పోతున్నట్లు చెప్పారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో ఈ పాటికే పట్టణాల్లో ఉపాధి హామీ పథకం ప్రారంభించి నట్లు పేర్కొన్నారు. మన రాష్ట్రంలోనూ పట్టణాల్లో ఉపాధి పథకం ప్రారంబించాలని బడ్జెట్ నిదులు పెంచాలని అన్ని రకాలు ఎల వెన్నులు ప్రమాదబీమా సౌకర్యం పెంచాలని చట్టాన్ని పగడ్బాందిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లి కార్జున, మనోహర్‌రెడ్డి, పకిరప్ప, నాగిరెడ్డి, వేముల బాషా పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-వల్లూరు

స్థానిక సమస్యలకు స్థానికంగానే పరిష్కారం అందించేలా మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కడప ఆర్‌డిఒ ధర్మచంద్రారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష హాజరై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే దిశగా మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించేలా ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామ స్థాయి సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం అందించే దిశగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ స్పందన కార్యక్రమంలో ప్రజల అర్జీలకు అధికారులు అందించే పరిష్కార నివేదికలు స్పష్టంగా ఉండాలని ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో డిపిఒ ప్రభాకర్ రెడ్డి, ఎంపిడిఒ జుబేదా, తహశీల్దార్ శంకరరావు, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

పేదలకు వరం సిఎం సహాయనిధి

- ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా

బాధితులకు చెక్కులను పంపిణీ చేస్తున్న అంజాద్‌బాషా

ప్రజాశక్తి-కడప

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని, పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో మంజూరైన రూ.6.52 లక్షల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రతి పేద వాడిని ఆదుకోవడానికి ఆరోగ్యశ్రీ పథకం వర్తించని జబ్బులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద పేదప్రజలకు ఆర్థిక సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కడప నగరంలో ఈ నాలుగేళ్లలో రూ.8 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయం కింద ఇంత పెద్ద మొత్తంలో పేద ప్రజలకు సహాయం అందించడం గొప్ప విషయమన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 8 మందికి పైగా సిఎం రిలీఫ్ ఫండ్ కింద లివర్ ట్రాన్స్ ప్లాంట్ చికిత్సకు దాదాపు ఒక్కరికి రూ.30 లక్షలు పైగా సాయం అందించడం జరిగిందన్నారు. ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ఇలాంటి ముఖ్యమంత్రి కలకాలం ఉండాలని ప్రజలు ఆశీస్సులు అందించాలని ఆకాంక్షించారు. తొలుత కడప నగరానికి చెందిన షేక్ మహమ్మద్ ఇబ్రహీం, పీర్ల నాగేంద్ర, కె.శ్రీదేవి, మడవురి ఎసయ్య, పఠాన్ హజీస్ ఖాన్, జంబవరం ఓబుల్ రెడ్డి, చెన్నూరు భారత్ కుమార్, చెన్నూరు సిద్దమ్మ, షేక్ అఫ్రీన్ బాను 9 మందికి ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిధి క్రింద లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు తుంగ రవీంద్రనాథ్‌రెడ్డి, బసవరాజు, షేక్ మహమ్మద్ షఫీ, సీనియర్ నాయకులు అఫ్జల్ ఖాన్, నాయకులు నరపురెడ్డి సుబ్బా రెడ్డి, తోట కృష్ణ, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు దసరా సెలవులు ఇవ్వాలి : డివైఎఫ్ఐ

సమావేశంలో మాట్లాడుతున్న శివకుమార్

ప్రజాశక్తి-కడప అర్బన్

దసరా సెలవులు ప్రయివేటు ఉపాధ్యాయులకు ఇవ్వాలని, స్టడీ క్లాసులు, క్లాస్ వర్క్‌ల పేరుతో వారిని స్కూల్‌కి రమ్మని చెప్పకుండా సెలవులు ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 14 నుంచి దసరా సెలవులు ప్రకటించిందని చెప్పారు. ప్రతి సారి జిల్లాలోని ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థలు అందులో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సెలవులు వర్తింపజేయకుండా వివిధ రకాల పేరుతో వారిని విద్యా సంస్థలకు రావాలని ఒత్తిడి తెస్తూ రాని, బెదిరిస్తూ ఉద్యోగాల నుంచి అకారణంగా తొలగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రయివేటు అధ్యాపకులు కుటుంబాలతో దసరా సెలవులు గడపాలని ఎక్కడికైనా వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల యాజమాన్యాలు వారి హక్కులను హరిస్తున్నాయని విమర్శించారు. విద్యా శాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో ఇలా జరుగుతున్నాయన్నారు. దసరా సెలవులలో యువజన సంఘంగా విద్యా సంస్థలు తరగతులు నిర్వహిస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో నగర అధ్యక్షులు షాకీర్, కార్యదర్శి డి.ఎం.ఓబులేసు పాల్గొన్నారు.

చెస్ టోర్నీలో ఆరుగురు క్రీడాకారులకు బహుమతులు

ప్రజాశక్తి - కడప

కర్ణాటక రాష్ట్ర చెస్ సంఘం, బెంగళూరు రూరల్ జిల్లా చెస్ సంఘం వారు నిర్వహించిన జాతీయ స్థాయి 13వ బిఆర్‌డిసిఎ ఆన్‌లైన్ చెస్ టోర్నమెంట్-2023 లో వైయస్సార్ కడప జిల్లాకు చెందిన ఆరుగురు చెస్ క్రీడాకారులు బహుమతులు సాధించారు. www.chess.com వేదిక మీద ఈ నెల 7న సాయంత్రం ఏడు గంటల నుండి 10 గంటల వరకు జరిగిన ఈ ఆన్‌లైన్ చెస్ పోటీలో దేశ నలుమూలాల నుండి 190 చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు. జాతీయ స్థాయి ఆన్‌లైన్ ప్రైస్ మనీ చెస్ టోర్నమెంటులో వైయస్సార్ కడప జిల్లాకు చెందిన ఆరుగురు చెస్ క్రీడాకారులు బహుమతులు సాధించారు. వీరిలో అండర్-11 బాలికల విభాగంలో ఖ్యాతిమై రెండవ స్థానంలో నిలిచింది. అండర్-15 బాలికల విభాగంలో స్పందన ఐదవ స్థానం దక్కించుకుంది. అండర్-9 బాలికల విభాగంలో లక్ష్మీ మనోశ్రీ రెండవ స్థానం, షణ్ముఖ కశ్వి మూడవ స్థానం, అండర్-7 బాలికల విభాగంలో అమీనా నాల్గవ స్థానం, అబౌ-50 ఇయర్స్ విభాగంలో అనీస్ దర్బారి రెండవ స్థానం సాధించి నగదు బహుమతులను అందుకున్నారు. వీరితో పాటు ప్రదీప్ నాలుగున్నర పాయింట్లు, ప్రణవ్ నాలుగు పాయింట్లు, గోపీనాథ్ నాలుగు పాయింట్లు, తేజోమయి 3 పాయింట్లు, గుణవర్ధన్ 3 పాయింట్లు, చరిత్ 3 పాయింట్లు, భద్ర ఒక పాయింట్ సాధించి రాణించినట్లు తెలిపారు.

నేడు మెగా వాకథాన్

కడప అర్బన్: విద్యాసాగర్ ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్మెంట్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఈ నెల 12న మెగా వాకథాన్ నిర్వహిస్తున్నట్లు ప్రముఖ మోకాలి కీలు మార్పిడి శాస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సి.విద్యాసాగర్‌రెడ్డి, షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ ఎన్.శ్రీలక్ష్మి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం సందర్భంగా మెగా వాకథాన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఉదయం 6.30 గంటలకు మారుతి నగర్‌లో ఉన్న విద్యాసాగర్ ఆసుపత్రి నుంచి రాజు మార్గ రోడ్డు ద్వారా మహావీర సర్కిల్ వరకు కొనసాగుతుందని తెలిపారు. పాల్గొనే వారికి టి షర్టు, ఒక ఉచిత కన్సలేషన్ ఉంటుందని పేర్కొన్నారు. కీళ్ల నొప్పుల నివారణపై నిపుణుల సలహా, అసౌకర్యాన్ని నివారించడానికి నడకకు అనువైన ఉత్తమ పాదరక్షల గురించి సలహాలు ఇస్తారని తెలిపారు. ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

పేద విద్యార్థులకు అండగా ప్రభుత్వం

కడప అర్బన్: విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా అన్నారు. బుధవారం వైసిపి యువ నేత ఎస్.బి.అహ్మద్ భాష జన్మదిన సందర్భంగా నగరంలోని నగర పాలక సంస్థ ఉర్దూ మీడియం హైస్కూల్‌లో విద్యార్థులకు అహ్మద్ బాషా, ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాష, వైసిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వార్రు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద పిల్లలకు సిఎం జగనన్న అండగా నిలిచారన్నారు. కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, కార్పొరేటర్లు సూర్యనారాయణ, జఫ్రూలా, చెన్నయ్య, సుబ్బారెడ్డి, షఫీ, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు ఎన్‌ఆర్‌ఐ తోట కృష్ణ, అహ్మద్, స్టూడెంట్ యూనియన్ నాయకులు దత్త సాయి, అర్జున్, మియ్యా పాల్గొన్నారు. **పేదలకు అన్నదానం :** నగరంలోని హోటల్ షాహి దర్బార్ ఆవరణంలో వైసిపి నాయకులు ఎస్.బి.అహ్మద్ బాషా జన్మదిన వేడుకలను పురస్కరించుకుని హోటల్ షాహి దర్బార్ అధినేత ఎస్.ఎం.డి షాహి ఆజం ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ అన్నదానం చేయడం చాలా పుణ్యకార్యమన్నారు. అనంతరం కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, వైసిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

15న ఉచిత మెగా వైద్య శిబిరం

కడప అర్బన్: నగరంలోని రవీంద్రనగర్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 15న అసాలిహాత్ పాఠశాలలో నిర్వహించు ఉచిత మెగా వైద్య శిబిరం కరపత్రాలను సొసైటీ కార్యాలయంలో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు హమీద్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజానీకం నివాసం ఉన్న రవీంద్ర నగర్ ప్రాంతంలో ప్రజానికం ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఉచిత మెగా వైద్యశాల శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఈ వైద్య శిబిరం సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా వైద్య శిబిరానికి వస్తున్నటువంటి రోగులకు ఉచిత భోజన వసతి గనుక కలదని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాల బస్సులను తనిఖీ చేసిన ఆర్‌టిఒ

పోరుమామిళ్ల: వెంగమాంబ పాఠశాల బస్సుకు పొగ వస్తుందని సమాచారం రావడంతో ఆర్‌టిఒ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్గ మధ్యలో సాంకేతిక లోపం కారణంగానే వచ్చిందని, బస్సుకు ఎఫ్‌సి ఇతర పత్రాలు ఉన్నాయనారు. దీని వల్ల విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేదన్నారు. సాంకేతిక సమస్యను పరిశీలించుకోవాలని యాజమాన్యానికి సూచించారు. ఎఫ్‌సి లేనటువంటి బస్సులను పాఠశాల యాజమాన్యం తిప్పితే చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో అన్ని పాఠశాలల బస్సులకు ఎఫ్‌సి ఉన్నాయన్నారు

టిడిపిని ఆదరించండి : మాధవి

కడప అర్బన్: వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవిరెడ్డి కోరారు. బుధవారం వైయస్సార్ కాలనీలో మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే నగర అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యం లేక వైయస్సార్ కాలనీవాసులు ఇబ్బందులు పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ టిడిపి ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన యాదవ సంఘం సమావేశంలో బిసిలకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో రెడ్డయ్య యాదవ్, యాదవులు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న మాధవిరెడ్డి

ఉచిత దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కడప అర్బన్

పాలెం పాపయ్య వీధిలోని ప్రముఖ దంత వైద్యులు ఆర్థోడాంటిస్ట్ డాక్టర్ ఆదర్ష్ రెడ్డి డెంటల్ ఆసుపత్రిలో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదర్ష్‌రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే ఎత్తు, వంకర పళ్ళు, పళ్ళు మధ్య సందులు సరిచేసుకోవాలని సూచించారు. క్లిప్ ట్రీట్మెంట్ తీసుకోవడం వల్ల చాలా వరకు దంత సమస్యలను అరికట్టడానికి వీలవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దంత సంరక్షణ పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం చిగుర్ల వ్యాధి నిపుణులు డాక్టర్ సాయి దివ్య, రూట్ కెనాల్ నిపుణులు డాక్టర్ జ్యోత్స్న, ట్రామా సర్జన్స్ డాక్టర్ శశి కుమార్, డాక్టర్ సందీప్ రోగులను పరీక్షించి వారికి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు డాక్టర్ రెడ్డి ల్యాబ్స్ సౌజన్యంతో 200 మందికి ఉచితంగా మందులు, పేస్టులు, మౌత్ వాష్ అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్షులు పోతుల వెంకటరామిరెడ్డి, కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు, సభ్యులు కల్లూరు బాల యల్లారెడ్డి, బోగాల కొండా రెడ్డి, రెప్రజెంటేటివ్ రెడ్డి బాషా, ఎస్. ఎండి. సొహైల్, గొబ్బూరి కోటేశ్వరరావు, బాబు పాల్గొన్నారు.

దంత పరీక్షలు చేస్తున్న డాక్టర్ ఆదర్ష్‌రెడ్డి

పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

పోరుమామిళ్ల టౌన్: మండలంలోని వెంగమాంబ విద్యాసంస్థలు కాలం చెల్లిన వాహనాలను తిప్పుతూ విద్యార్థుల ప్రాణాలతో చలగాటం ఆడుతున్నారని ఎస్‌ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి అన్నారు. బుధవారం మధ్యాహ్నం పోరుమామిళ్లలోని అంబేద్కర్ భవనంలో వారు విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని వెంగమాంబ స్కూల్ యాజమాన్యం పాత స్కూల్ బసులను తిప్పుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. కాలం చెల్లిన బస్సులను వాడటం చేత బస్సుల నుండి పొగ అధికంగా రావడం చేత రోడ్డు మీద ప్రయాణికులతో పాటు గ్రామాలలోని ప్రజలు సైతం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు భాను ప్రకాష్, మండల నాయకులు విజయభాస్కర్, చెన్నకేశవ పాల్గొన్నారు.

200 పరుగులకు నెల్లూరు ఆలౌట్

ప్రజాశక్తి-కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏసీఏ సౌత్ జోన్ అండర్ 23 మెన్ మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్‌లు పోరా పోరిగా సాగుతున్నాయి. బుధవారం కేవోఆర్ఎం క్రికెట్ మైదానంలో నెల్లూరు, అనంతపురం జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు 65.4 ఓవర్లలో 200 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది. ఆ జట్టులోని ఫర్హాద్ ఖాద్రి 40, పి.సుబ్రహ్మణ్యం 40 పరుగులు చేశారు. అనంతపురం జట్టులోని మల్లికార్జున 4, లోహిత్ సాయి కిషోర్ 2, ప్రదీప్ రెడ్డి 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అనంతపురం జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 24.0 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 78 పరుగులు చేసింది. ఆ జట్టులోని యోగానంద 37 పరుగులు చేశాడు. నెల్లూరు జట్టులోని అఖిల్ సాలుంకే 2 వికెట్లు తీసుకున్నాడు. **మొదటి ఇన్నింగ్స్‌లో కడప 244/8 :** కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో జరుగుతున్న మ్యాచ్‌లో కడప, కర్నూలు జట్లు తలపడుతున్నాయి. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 90.0 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 244 పరుగులు చేసింది. ఆ జట్టులోని ఆదిల్ హుస్సేన్ 63 (నాట్ అవుట్), జాఫర్ అలీ ఖాన్ 60 పరుగులు చేశారు. కర్నూలు జట్టులోని సబ్జాన్ భాష 4 వికెట్లు తీసుకున్నాడు.

తలపడుతున్న నెల్లూరు-అనంతపురం జట్లు

ప్రజాశక్తి వేంపల్లి విలేకరికి పితృ వియోగం

ప్రజాశక్తి-పులివెందుల రూరల్

ప్రజాశక్తి వేంపల్లి విలేకరి అబ్దుల్ గఫార్‌బాషాకు పితృ వియోగం కలిగింది. ఆయన తండ్రి మస్తాన్ సాహెబ్(75) బుధవారం ఉదయం మృతి చెందారు. ఆయన స్థానిక మసీదులో సహాయకులుగా ఉండేవారు. ఆయనకు భార్య సిరాజున్నీసా, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. జర్నలిస్ట్ అబ్దుల్ గఫార్‌బాషా ఆయన చిన్న కుమారుడు. కొంత కాలంగా మస్తాన్ సాహెబ్ తీవ్ర అనారోగ్యంగా ఉండేవారు. మూడు రోజుల కిందట ఆయన అనారోగ్యంతో బాధపడుతూ ఉండేవారు. చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌లో కుటుంబ సభ్యులు చేర్పించారు. మెరుగైన చికిత్స కోసం తిరుపతి స్విమ్స్‌లో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో ఆయన మృతి చెందారు. ఆయన అంత్యక్రియలు గురువారం వేంపల్లిలో నిర్వహిస్తారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర హౌజ్‌హౌస్ డైరెక్టర్ మునీర్, టిడిపి మండల నాయకులు రామమునిరెడ్డి, ఆమ్ ఆత్మీ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ రహంతుల్లా, వైసిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, పాత్రికేయులు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

మస్తాన్ సాహెబ్ (ఫైల్‌ఫొటో)

యువతకు ఆదర్శం అబ్దుల్ కలాం

ప్రజాశక్తి-కడప

యువత అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపల్ సి.సూర్యారావు అన్నారు. బుధవారం రాయల్ కరీం సేవా సమితి ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం 92వ జయంతి సందర్భంగా ఆయన ఫోటో పోస్టర్స్‌ను ప్రిన్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ 1931 అక్టోబర్ 15వ తేదీన జన్మించిన అబ్దుల్ కలాం తన వంతు కృషి పట్టుదలతో మన భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా సేవలను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు యువత అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొనీ నడవాలని కోరారు. కార్యక్రమంలో లెక్చరర్స్ డాక్టర్ సయ్యద్, అంజద్ అలీ, షకీలా బేగం, శ్రీవాణి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకునేందుకే 'జనవాణి'

ప్రజాశక్తి-కడప అర్బన్

జనసేన పార్టీ చేపట్టిన జనవాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ పార్టీ కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుంకర శ్రీనివాస్ కోరారు. బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో జనవాణి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవాణి కార్యక్రమం ప్రతి మంగళ, గురు, శనివారాల్లో ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించిన మరుసటి రోజే క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించి అనంతరం పరిష్కార దిశగా ఆలోచన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జనసేన సేవాదళ్ మాజీ కో-ఆర్డినేటర్ పండ్రా రంజిత్ కుమార్, నాయకులు గజ్జల సాయి, బోరెడ్డి నాగేంద్ర, శేషు రాయల్, నాగరాజు, చార్లెస్, రాహుల్, దేవకుమార్, బాలు నాయక్, కుమార్ నాయక్, సుధీర్ నాయక్, శరత్ చంద్ర, అక్బర్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న జనసేన నాయకులు

అసాంఘిక కార్యక్రమాలను నియంత్రించకపోతే ఉద్యమిస్తా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

రాబోయే మూడు నెలల కాలంలో ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యక్రమాలను నియంత్రించకపోతే అధికారులను ప్రశ్నిస్తా, అప్పటికీ పరిస్థితిలో మార్పు రాకపోతే ఉద్యమిస్తానని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పాలకుల హయాంలో అసాంఘిక కార్యక్రమాలు ఉన్నాయని, స్థానిక ప్రతిపక్ష నాయకులు ఇది మరచిపోయి తన హయాంలోనే ఉన్నట్లుగా మాయమాటలు చెబుతు న్నారన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు అసాంఘిక కార్యక్రమాలను రూపుమాపలేదని ప్రశ్నించారు. 2019 జూన్ నుంచి మాత్రమే అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, అంతకు ముందు లేవన్నట్లు చెప్పడం మసిపూసి మారేడుకాయ చేయడమే అన్నారు. స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్ పోలీసులు ఎస్పీకి తప్పుడు సమాచారాన్ని ఇచ్చారన్నారు. కవులు, మంచికి నెలవాలంగా ఉన్న ప్రొద్దుటూరును కోగటం వాళ్ల సారాయికి ప్రసిద్ధి చేసింది ఎవరో అందరికీ తెలుసన్నారు. తమ పూర్వీకులు దేశభక్తులు, రచయితలు అన్నారు. తన సంపాదన మొత్తం చట్టబద్ధమేనని తెలిపారు. విషప్రచారం మానుకొని వాస్తవాలు చెప్పి ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరిస్తే ప్రజలు ఆదరిస్తారని రాచమల్లు హితవు పలికారు. సమావేశంలో మున్సిపల్ మున్సిపల్ ఛైర్ పర్సన్ లక్ష్మిదేవి, వైస్ చైర్మన్ ఖాజామొహిద్దీన్, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి వైఎస్.మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ తెలిపారు. పట్టణంలోని నగరిగుట్ట సచివాలయం పరిధిలో బుధవారం గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ అధి కారులు, నాయకులు ప్రతి ఇంటికి వెళ్లాలనే ఉద్దేశం తోనే ఈ కార్యక్ర మాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, కౌన్సిలర్లు కోడి రమణ, షేక్ హమీదు, గుల్జార్, సిద్దయ్య, డానియల్, ఖాదర్, రవి, జెసిఎస్ కన్వీనర్ చంద్రమౌళి, కో-ఆప్షన్ చంద్రమౌళి, వైసిపి నాయకులు యార్వా వెంకట సుబ్బయ్య, వీరారెడ్డి, పద్మనాభరెడ్డి, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వెటర్నరీ కాలేజీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక ప్రొద్దుటూరు వెటర్నరీ కాలేజీ ఆప్కాస్ సిబ్బంది అసోసియేషన్ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. ఈ అసోసియేషన్ ఎలక్షన్ ప్యానెల్‌లో అధ్యక్షులుగా ఆర్‌వి సుబ్బారావు, అసోసియేట్ ప్రెసిడెంట్ జింక శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ సుబ్బయ్య, జనరల్ సెక్రటరీ దస్తగిరిరెడ్డి, జాయింట్ సెక్రటరీ వి పెద్దన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వై గోపాలకృష్ణ, టెక్నికల్ సెక్రటరీ డి దేవఉషన్, కల్చరల్ అండ్ గేమ్స్ సెక్రటరీ ఎం రాజశేఖర్, ట్రెజరర్‌గా కెఎన్ఎం కుమార్‌ను ఎన్నుకున్నారని అసోసియేషన్ కమిటీ సభ్యులు వివరించారు.

కళాశాల గుర్తింపు రద్దు చేయాలి : ఆర్ఎస్ఒ

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని బిఇడి కళాశాలలో బుధవారం రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ అధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ చాపాడులోని ఫ్రెండ్స్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ బిఇడి కళాశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తరగతులు నిర్వహించకుండా, సిబ్బంది లేకుండా ధనార్జనే ధ్యేయంగా చేసుకొని ఇతర రాష్ట్రాల వారిని అడ్మిషన్లు చేసుకొంటున్నారని ఆరోపించారు. సీటుకు రూ.లక్ష వసూలు చేస్తూ సిబ్బందిని పెట్టుకుండా యూనివర్సిటీ అధికారులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కళాశాలకు రావడం అవసరం లేదని పరీక్షలు రాసుకొని పోవాలని సూచించడం దారుణమన్నారు. యూనివర్సిటీ అధికారులు జిల్లా వ్యాప్తంగా బిఇడి కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్నా పట్టించుకోకపోవడంలో ఆంతర్యమేమిటని వారు ప్రశ్నించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఒ నాయకులు లింగమయ్య, సుధీర్ పాల్గొన్నారు.

మహిళా రైతు ఉత్పత్తిదారుల ఫెడరేషన్ ఏర్పాటు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలో మహిళా రైతు ఉత్పత్తిదారుల ఫెడరేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవన్‌లో బుధవారం వెలుగు ఎపిఎం మంజునాథ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా శోభారాణి, కార్యదర్శిగా మహేశ్వరి, కోశాధికారిగా వరలక్ష్మి, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం మంజునాథ మాట్లాడుతూ మహిళ రైతులు ఆర్థికంగా ఎదగడానికి ఈ కార్యవర్గం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అధ్యక్షురాలు మాట్లాడుతూ మహిళా రైతులకు అన్ని విధాలా అండగా ఉండి, వారి అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే చంద్రబాబు అరెస్టు

ప్రజాశక్తి -ముద్దనూరు

జగన్ రాజకీయ కక్షతో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి భూపేష్ సుబ్బిరామిరెడ్డి అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం భూపేష్‌రెడ్డి ఆధ్వ ర్యంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బాబుతో నేను మినీ మేనిఫెస్టో పోస్టర్ ఆవిష్కరించారు.

నాయకులు, కార్యకర్తల సమావేశంలో భూపేష్‌రెడ్డి

ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా యామిని

చాపాడు : చాపాడు ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా డిటి యామినిని కొనసాగిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. రెండు రోజుల క్రితం సిద్ధవటం తహశీల్దార్‌ను చాపాడుకు బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులిచ్చారు. పరిపాలన సౌలభ్యం కోసం లక్ష్మీదేవిని సిద్ధవటంలో కొనసాగిస్తున్నట్లు అంతవరకు డిప్యూటీ తహశీల్దార్‌కు ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించారు.

మాజీ సర్పంచ్ అమ్మణమ్మకు నివాళులు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మండల పరిధిలోని అచ్చువెళ్లి గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ శనివారపు అమ్మణమ్మకు మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, తొండూరు మండల ఇన్‌ఛార్జి వైఎస్ మధు పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఆమె గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ మంగళవారం రాత్రి మరణించారు. ఎంపీ పిఎ రాఘవరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వల్లెపు వరప్రసాద్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గోటూరు చిన్నప్ప, వైసిపి రైతు విభాగం కార్యదర్శి బలరాంరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్‌ఛైర్మన్ సర్వోత్తమరెడ్డి, ఎంపిడిఒ, కార్యాలయ సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఘన నివాళులు అర్పించారు.

క్రైం కార్నర్

11 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి - కలసపాడు

మండలంలో చట్టానికి విరుద్ధంగా బెల్ట్ షాపులు నడుపుతున్న గుడిపాటి వెంకటేశ్వర్లు వద్ద నుంచి 11 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నాగ మురళి తెలిపారు. వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు .

ప్రజా సమస్యలపై పాలకులు స్పందించేనా...?

ప్రజాశక్తి - సింహాద్రిపురం

సింహాద్రిపురం మండలంలో నెలకొన్న సమస్యలకు మండల సర్వసభ్య సమావేశంలోనేనా పరిష్కారం దొరికేనా అని ప్రజలు ఆశతో ఉన్నారు. సమస్యల పట్ల పాలకులు, అధికారులు స్పందించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో మురుగునీరు తిష్టవేసి ఉంది. దోమలతో జ్వరాలు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఫాగింగ్ మిషన్లు మూలన చేరడంతో వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అలాగే మండలంలో పులివెందుల బ్రాంచ్ కెనాల్, పైడిపాలెం కాలువలు ద్వారా ఆయకట్టుకు నీరు వస్తుంది. అయితే కాలువలో పిచ్చి మొక్కలు, కంపచెట్లు పెరిగిపోయాయి. వీటివల్ల నీటి సరఫరాకు ఆటంకం కలుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ ఏడాది రబీ సీజన్‌లో బుడ్డ శనగలు ప్యాకెట్లు 25కిలోల నుంచి 20కిలోలకు కుదించి ఇవ్వడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. తెలికి-జంగంరెడ్డిపల్లి గ్రామాల మధ్యలో పైడిపాలెం కాలువ నుంచి లీకై వస్తున్న నీరు రహదారిపై చేరుతోంది. రోడ్డు పాచి పట్టి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సింహాద్రిపురం-వెలిదండ్ల రహదారిలోని బిదనంచెర్ల సమీపంలో నీరు నిల్వతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు గతంలో తూతూ మంత్రంగా పనులు చేసినప్పటికీ ఏ మాత్రం ఫలితం లేకుండా పోయింది. అలాగే గురిజాల సమీపంలో సబ్‌స్టేషన్ వద్దనున్న వంక చిన్నపాటి వర్షానికి నీరువచ్చి రాకపోకలు నిలిచిపోతున్నాయి. అక్కడ హై లెవెల్ బ్రిడ్జి కట్టాలని ప్రజలు కోరుతున్నారు. విద్యుత్ సరఫరాలో కూడా అనధికారిక కోతలు విధిస్తున్నారు. ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల విద్యాశాఖ అధికారులు ఎఫ్ఎ-2 పరీక్షలను నిర్వహించారు. ఇందుకు సంబంధించి ప్రశ్నపత్రాన్ని వాట్సాప్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఉన్నతాధికారులు పంపారు.

పిబిసి కాలువలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు

బిదనంచెర్ల సమీపంలో రోడ్డుపైన నిలిచిన నీరు

ఈ ప్రశ్నపత్రాన్ని సంబంధిత ఉపాధ్యాయులు బోర్డుపైన రాయాల్సి ఉంది. అయితే మండలంలోని కొన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయులు బోర్డుపైన రాయకుండా ఆ పత్రాలను జిరాక్స్ చేయించేందుకు విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేశారు. ఇలా డబ్బులు వసూలు చేయడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరిగినట్లు పత్రికల్లో వచ్చింది. ఆ మేరకు ఉన్నతాధికారులు విచారించి సంబంధిత అధికారులకు నగదు రికవరీ చేయాలని ఆదేశించారు. అయితే అందుకు సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకోకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలాంటి సమస్యలపై మండల ప్రజాప్రతినిధులు స్పందించి పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

సింహాద్రిపురం మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కృష్ణమూర్తి తెలిపారు. సమావేశానికి మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

ప్రతి ఇంటికీ ఆరోగ్యశ్రీ వైద్యం

బి.కోడూరు : వైద్యశిబిరంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, నాయకులు, వైద్యులు

ప్రజాశక్తి - బి.కోడూరు

ప్రతి ఇంటికీ ఆరోగ్యశ్రీ వైద్యం వైద్య సేవలు అని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి తెలిపారు. అయిత్రంపేట గ్రామ సచి వాలయంలో ఎంపిడిఒ భాస్కర్‌రావు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష ఆరోగ్య శిబిరంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బందితో చర్చించి, శిబిరానికి వారికి ఉచిత వైద్య పరీక్షలు చేయించి, మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఐదు లక్షల రూపాయల ఉచిత వైద్యాన్ని ప్రతి ఒక్క కుటుంబం ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ వినీత్‌రాజు, డాక్టర్ ఉదయ్‌కిరణ్, మండల వైసిపి కన్వీనర్ చౌదరి రామకృష్ణారెడ్డి, జడ్పిటిసి దావీదు, వైస్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, నాయకులు అయితంపేట పిచ్చిరెడ్డి, లెక్కల పిచ్చిరెడ్డి, రెడ్డివారిపల్లె రామలక్ష్మిరెడ్డి, పిహెచ్‌సి వైద్య సిబ్బంది, సచివాలయ ఆశ ఆరోగ్య మిత్ర ఓ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు. **కడప అర్బన్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్నారని, పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాషా పేర్కొన్నారు. బుధవారం అగాడి వీధి కట్టకింద దళితవాడ వద్ద ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, నగర పాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అఫ్జల్‌ఖాన్, కార్పొరేటర్లు కమాల్ బాషా, షేక్ మహమ్మద్ రఫీ, షేక్ మహమ్మద్ షఫీ, తహశీల్దార్ శివరామిరెడ్డి, నాయకులు పెద్దిరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, వైద్యులు వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. **చాపాడు :** అల్లాడుపల్లె గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి టి.లక్ష్మమయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై చర్యలు చేపట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సురేష్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీధర్ నాయుడు, తహశీల్దార్ యామిని, డాక్టర్ రాజేష్‌కుమార్, కావ్య మాధురి, గృహ సారథుల మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్ కిశోర్‌కుమార్‌రెడ్డి, వైద్య సిబ్బంది రాఘవయ్య, భాస్కర్, నారాయణరెడ్డి, రమేష్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **సింహాద్రిపురం :** జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి నాగలింగాచార్యులు కోరారు. బుధవారం మండలంలోని పైడిపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు సృజన, షేక్ ఖాజా మొహిద్దిన్, తహశీల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో కృష్ణమూర్తి, వైసిపి నాయకుడు శివారెడ్డి, అధికారులు పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** కలమల్ల-2 సచివాలయం పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, డిఎంహెచ్ఒ నాగరాజు, జమ్మలమడుగు ఆర్‌డిఒ శ్రీనివాసులు పాల్గొని ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో రంతుల్లయ్య, జడ్పిటిసి బాలయ్య, మండల వైస్ ప్రెసిడెంట్ శీను, సున్నపురాళ్లపల్లి సర్పంచ్ వరలక్ష్మి, వైద్యులు సాయిచరిత, పద్మావతి, నాగార్జున, స్పెషలిస్ట్ డాక్టర్లు పవన్‌కుమార్, దీపక్, ఆరోగ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధికి జగనన్న సురక్షతో శ్రీకారం చుట్టారని తహశీల్దార్, ఎంపిడిఓ సి.గురప్ప, చెన్న రాఘవేంద్రనాథ్ తెలిపారు. పి.బొమ్మేపల్లెలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆగ్రామ సర్పంచ్ జి.రామనాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయం సెక్రటరీ శివ మహేంద్రారెడ్డి, ఎపిఎం గురుకుమార్, అధికారులు, సచివాలయం, అంగన్‌వాడీ, ఆర్బికే, వైద్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ వైసిపి నేత జి.ప్రతాప్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్స్, వలంటీర్లు పాల్గొన్నారు. **పులివెందుల టౌన్ :** ఇంటి వద్దకే వైద్యం అందించాలనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ వెంకటేష్ అన్నారు. ఎర్రబల్లి గ్రామ సచివాలయం-2లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతోపాటు వైద్యులు లిఖిత, సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **అట్లూరు :** కొండూరు సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సుధా ప్రారంభించారు. కార్యక్రమానికి డాక్టర్ ఎస్ రవిబాబు, అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. తహశీల్దార్ వెంకట రమణమ్మ, ఎంపీడీవో సుజాతమ్మ, వైసిపి జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరి రామకృష్ణారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ ప్రభాకరరెడ్డి, అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ మాధవరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ మల్లికార్జున్‌రెడ్డి, వైసిపి నాయకులు రెడ్డయ్య, రాజగోపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ సుధా, ఎంపీటీసీ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే అవగాహన ఉండాలి

ప్రజాశక్తి - చాపాడు

విద్యార్థి దశ నుంచే బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని సచివాలయ జిఎంఎస్ కె. సునంద అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బుధవారం మైదుకూరు పట్టణంలోని కస్తూర్బా బాలిక విద్యాలయంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం బాలికల విద్య కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ప్రిన్సిపల్ విజయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముద్దనూరు : బాలికల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సిడిపిఒ ముంతాజ్ బేగం అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో సిడిపిఒ ముంతాజ్ బేగం ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రాజబాబు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆడ పిల్లలకు అండగా నిలవాలన్నారు. బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలికలకు ప్రత్యేక హక్కులు కల్పించినట్లు చెప్పారు. బాలికల ప్రాధాన్యత, హక్కులు, లింగ వివక్షత గురించి వివరించారు. విద్య ఆవశ్యకతను తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కలసపాడు : మండలంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం అంగన్వాడీ సూపర్వైజర్ రత్నకుమారి, హరిప్రియ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ బాలికలు చదివే సమయంలోనే బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజ్ఞానవంతులై దేశాలను ఏలుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

చాపాడు : సమావేశంలో మాట్లాడుతున్న జిఎంఎస్ కె.సునంద

మాదిగలను మోసగించిన బిజెపి, కాంగ్రెస్

మాట్లాడుతున్న దండు వీరయ్య మాదిగ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పంతొమ్మిదేళ్లుగా మాదిగలను బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మోసం చేస్తున్నాయని ఎపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ తెలిపారు. స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ విషయంలో చట్టబద్ధత కల్పించే విషయంలో పదేళ్ల కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెడతామని దాదాపు 10 ఏళ్లుగా మోసం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికే తెలంగాణలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరుణంలో ఈ సంవత్సరం ప్రవేశపెట్టలేమని చెప్పిందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మాదిగలు, మాదిగల ఉప కులాలు రానున్న ఎన్నికలలో ఈ రెండు పార్టీలను వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుత జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. 2024లో మాదిగల కురుక్షేత్ర మహా సంగ్రామం తప్పదని తెలిపారు. కార్యక్రమంలో మాదిగ చర్మ, డప్పు కళాకారుల రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బాల లక్షుమయ్య మాదిగ, జిల్లా మహిళా నాయకురాలు చెన్నమ్మ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు తిరుమలయ్య మాదిగ, వెంకట నారాయణ మాదిగ, సహదేవుడు మాదిగ, ఈశ్వరయ్య మాదిగ, విజయకుమార్ మాదిగ, బాలయ్య మాదిగ పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దాం

పులివెందుల రూరల్ : రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మారుద్దామని ఎపి రాష్ట్ర జాయింట్ కమిషనర్ నాగలక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని లయోల డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి భావి భారత పౌరులు అన్నారు. మాదక ద్రవ్యాలు మీద పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. మత్తు పదార్థాలు లేని సమాజాన్ని నిర్మిద్దామని కోరారు. కార్యక్రమంలో కడప ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, పులివెందుల సిఐ రామాంజనేయులు, లయోలా కాలేజ్ ప్రిన్సిపల్ ఫాదర్ ఆమోల్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాగలక్ష్మి

రైతులకు అందుతున్న సేవలపై ఆరా

ప్రజాశక్తి - చాపాడు

ఆర్‌బికెల ద్వారా రైతులకు అందు తున్న సేవలపై అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య ఆరా తీశారు. చాపాడు ఆర్‌బికెను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అన్ని రకాల రికార్డులను పరిశీలించారు. వ్యవసాయ అధికారి మ్యాగీని ఆర్‌బికె సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. కియోస్ మిషన్‌ను రైతులు ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో విఎఎ గోపిరామ్ పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య

పంచాయతీలు సుస్థిరాభివృద్ధిని సాధించాలి

ప్రజాశక్తి - చాపాడు

చాపాడు ఎంపిడిఒ కార్యాలయంలో గ్రామ పంచాయతీల సుస్థిరాభివృద్ధిపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. వాటకి అవసరమైన నిధులు, సేకరణ గురించి వివరించారు. గ్రామపంచాయతీల రాబడిని పెంచుకుంటూ సుస్థిరాభివృద్ధి సాధించాలన్నారు. అందుకు అనువైన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, ఏఓ మ్యాగీ, అంగన్వాడీ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుల సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - చక్రాయపేట

ఆకేపాటి ఫౌండేషన్ తరపున ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయుల సేవలు ప్రశంసనీయమని ఎంఇఒ జాఫర్ పేర్కొన్నారు. బుధవారం చక్రాయపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌టియు చక్రాయిపేట మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మంలో రెండవ మండల విద్యాశాఖ అధికారి రామ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర నాయకులు రంగారెడ్డి, సంగమేశ్వర్‌రెడ్డి, శివారెడ్డి, జిల్లా నాయకులు జనార్ధన్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, అమీర్, ధర్మారెడ్డి, గంగాధర్, మహేశ్వర్‌రెడ్డి, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయులు

చాపాడు :జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అయ్యవారిపల్లి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు భాస్కరరావును బుధవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గుర్రప్ప ఆధ్వర్యంలో సన్మానించారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భాస్కరరావు కష్టపడి పనిచేసే తత్వం కలిగినవారన్నారు. రాష్ట్రస్థాయిలో ఎన్నో ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాల్లో డిఆర్‌పి, ఎస్ఆర్‌పిగా ఉపాధ్యాయులోకానికి సేవలు అందించారని కొనియాడారు. రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ అవార్డు కూడా సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుగుణమ్మ, మహేశ్వర్‌రెడ్డి, రమేష్‌బాబు, అరిగెల భాస్కర్, సుశీలమ్మ, వెంకటరమణ, రమణారెడ్డి, పిఇటి శివారెడ్డి పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులు కాలరాస్తున్న ఎన్ఐఎను రద్దు చేయాలి

- ధర్నాలో ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

యుఎపిఎ చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం ఊపా పేరా దేశవ్యాప్తంగా ప్రజాస్వామిక వాదులపైన అక్రమ కేసులు బనాయించడం, అరెస్టు చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఉపా చట్టాన్ని రద్దు చేయాలని సిపిఐ, సిపిఎం నాయకులు రామయ్య, సత్యనారాయణలు డిమాండ్ చేశారు. ఆ మేరకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో వారు మాట్లాడుతూ గత నాలుగైదు ఏళ్లుగా ఉపా చట్టం కింద వందలాది మంది ప్రజాసంఘాల కార్యకర్తలు, రచయితలు, జర్నలిస్టులు, బుద్ధిజీవులు నిర్బంధించబడ్డారన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క మాట, ఒక్క పాట, ఒక భావన చుట్టూ కుట్రను ఆపాదిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టం కింద అనుమానితులు తామే నిర్దోషులమని నిరూపించుకోవాల్సి ఉంటుందన్నారు. ఇది న్యాయ వ్యవస్థ స్ఫూర్తికే విరుద్ధంగా ఉందని, దీని రద్దు చేయాలని కొన్నేళ్లుగా భారత దేశ ప్రజాస్వామిక వాదులు డిమాండ్ చేస్తున్నారన్నారు. జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ రాజ్యాంగ మౌలిక భావనలను, హక్కులను పక్కనపెట్టి ప్రజల పక్షాన మాట్లాడుతున్న వారిపై కక్ష సాధింపునకు పాల్పడుతోందని ఆరోపించారు. తమకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న ప్రజాసంఘాల కార్యకర్తలు, జర్నలిస్టులపైన తప్పుడు కేసులు పెట్టడానికి ఉప చట్టాన్ని ఉపయోగిస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో దళిత సమైక్య జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య. సిపిఐ షరీఫ్, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సాత్రి లక్షుమయ్య, పౌర హక్కుల సంఘం కార్యదర్శి సురేష్ బాబు, విరసం సభ్యురాలు వరలక్ష్మీ, సీఎంఎస్ పద్మ, పీకేఎస్ నాగేంద్ర, శ్రీను, మహిళ శక్తి లక్ష్మీ, జనసేన జిలాన్, కవి మహమూద్, హరిత పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ మనోహర్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు.

ధర్నా చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

దసరా సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

- సిఐ యుగంధర్ వెల్లడి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

దసరా నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణంలో వాహనాల రద్దీ నియంత్రణ, భక్తుల సౌకర్యార్థం ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, అడిషనల్ ఎస్పీ ప్రేరణకుమార్ ఆదేశాల మేరకు పటిష్ట చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సిఐ యుగంధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా పట్టణంలో ఆదివారం నుండి దసరా పండుగ రోజు వరకు ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందన్నారు. జమ్మలమడుగు వైపు నుండి వచ్చే బస్సులు ప్రొద్దుటూరు టౌన్‌లోకి రాకుండా పొట్టిపాడు క్రాస్ రోడ్డు ద్వారా రాకపోకలు సాగిస్తాయన్నారు. మైదుకూరు వైపు నుండి వచ్చే బస్సులు ఆర్‌టిసి బస్టాండ్ నుండి రాకపోకలు సాగిస్తాయన్నారు. రాజుపాలెం వైపు నుండి వచ్చే బస్సులు కొర్రపాడు రోడ్డులో ఉన్న కాల్వకట్ట మల్లెలమ్మ టెంపుల్ వద్ద నుండి రాకపోకలు సాగిస్తాయన్నారు. ఎర్రగుంట్ల వైపు నుండి వచ్చే బస్సులు సినీ హబ్ ద్వారా కొత్త బస్‌స్టాండ్ నుండి రాకపోకలు సాగిస్తాయన్నారు. జమ్మలమడుగు, రాజుపాలెం వైపు నుండి కార్లు, బైకులలో వచ్చే వ్యక్తులు వారి వాహనాలను ఎగ్జిబిషన్ పార్కింగ్ స్థలంలో, మార్కెట్ యార్డ్‌లో ఉంచుకోవాలన్నారు. మైదుకూరు వైపు నుండి కార్లు, బైకులలో వచ్చే వ్యక్తులు వారి వాహనాలను జిన్నా రోడ్డు గుండా వెళ్లి కొవ్వూరు గ్యారేజ్‌లో పార్కింగ్ చేయాలన్నారు. ఎర్రగుంట్ల వైపు నుండి కార్లు, బైకులలో వచ్చే వ్యక్తులు వారి వాహనాలను ఆర్య వైశ్య వృద్ధాశ్రయం వెనుక వైపు ఉన్న పార్కింగ్ స్థలంలో, నారాయణ స్కూల్ దగ్గర ఉన్న స్థలంలో పార్కింగ్ చేయాలన్నారు. విజయదశమి రోజున ప్రత్యేకమైన ట్రాఫిక్ ఆంక్షలను ముందు రోజు ప్రజలకు తెలియజేస్తామన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రతి మనిషికి వృద్ధాప్యం తప్పనిసరి అని, ఈ దశలో వారిని ఆదరించి, అక్కున చేర్చుకొని శేషజీవితాన్ని సంతోషమయం చేయాలని న్యాయవాది సుమంత్‌కుమార్ అన్నారు. స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమంలో బుదవారం తన తల్లి చంద్రలీలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అన్నారు. ప్రతి ఒక్కరూ పేదలకు తోచిన సహాయం చేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు బాలాజీ, దినేష్ పాల్గొన్నారు.